నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, మార్చి 12:: జమ్ముకశ్మీర్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కశ్మీర్‌లోని పుల్వామాలో ఉన్న చవల్కాన్‌లో, హంద్వారా జిల్లాలోని నెచామా, గందర్‌బాల్ జిల్లాలోలోని సెర్చ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో స్థానిక పోలీసులు, భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. ఈక్రమంలో గాలింపు బృందాలపై టెర్రరిస్టులు కాల్పులు జరిపారని, దీంతో ప్రతిగా భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో నలుగురు హతమయ్యారని కశ్మీర్ ఐజీ విజయ్‌కుమార్ చెప్పారు. మరో ఉగ్రవాదిని పట్టుకున్నామన్నారు.

పుల్వామాలోని చవల్కాన్ ప్రాంతంలో ఇద్దరు టెర్రరిస్టులను మట్టుబెట్టామన్నారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదిని పట్టుకున్నామని చెప్పారు. వారిని జైషే మహమ్మద్‌కు చెందిన ఉగ్రవాదులుగా గుర్తించామన్నారు. ఇక హంద్వారాలోని నెచామా, రాజ్‌వార్ ప్రాంతాల్లో జరిగిన ఎదురుకాల్పులో లష్కరే తోయిబాకు చెందిన టెర్రరిస్టు హతమయ్యాడని చెప్పారు.

గందర్‌బాల్ జిల్లాలోని సెర్చ్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఒక ఉగ్రవాది హతమయ్యాడని వెల్లడించారు. ఆప్రాంతాల్లో ఉగ్రవాదులకోసం గాలింపు కొనసాగుతున్నదని చెప్పారు.

హైదరాబాద్ ఆదివారం 13-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 185 పేజీలు: 4 వెల: రూ.1/-

వైద్యం సేవారంగానికి చిహ్నం : గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్

యాదాద్రి, మార్చి 12:: వైద్య వృత్తిలో మనస్ఫూర్తిగా సంతోషంతో వైద్య సేవలు అందించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వైద్య విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. శనివారం బీబీనగర్ ఆలిండియా మెడికల్ సైన్స్ కళాశాలలో 2021-22 వైద్య విద్యార్థుల బ్యాచ్ వైట్ కోట్ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైద్య రంగంలో వినియోగించే తెల్ల కోటు సేవా రంగానికి, స్వచ్ఛతకు, పరిశుభ్రతకు చిహ్నమన్నారు. మనస్ఫూర్తిగా సంతోషకరమైన వాతావరణంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి అనుభవాలను, తన మాతృమూర్తి వైద్య వృత్తి పట్ల గౌరవంతో తనను తెల్ల కోటులో డాక్టర్ గా చూడాలనే కోరికను నెరవేర్చానని అంటూ, తాను వైద్య వృత్తిలో ఎదుర్కొన్న అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల పట్ల దృష్టి పెట్టాలని, పేషెంట్ల పట్ల అంతఃకరణ శ్రద్ధ వహించి సేవలందించాలన్నారు. కొత్తగా వైద్య రంగంలోకి వస్తున్న మీరు పేషెంట్లకు అందించే చికిత్స పట్ల వారికి అవగాహన కలిగించాలని, మీరు నేర్చుకున్న విషయాల పట్ల సిన్సియర్ గా ఉండాలన్నారు.

ప్రధానమంత్రి వైద్యరంగం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పట్ల శ్రద్ధతో వైద్య ఎయిమ్స్ లో వైద్య అధ్యాపకులను, వసతులను పెంచడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో చేపట్టిన వైద్యసేవలు ప్రపంచంలోనే పెద్దవని, జన ఔషధ్ ద్వారా తక్కువ ధరలో మందులు లభిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణలో మంచి వైద్య సేవలు అందుతున్నాయని, తెలంగాణకు ఎయిమ్స్ గౌరవ చిహ్నమన్నారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా నేతృత్వంలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో వైద్యరంగంలో ఎయిమ్స్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎయిమ్స్ ద్వారా అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ వివరించారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర గవర్నర్ ఎయిమ్స్ ఆవరణలో మొక్క నాటారు. తొలుత ఎయిమ్స్ లో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాష్ట్ర గవర్నర్ కు గుచ్చం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డి.సి.పి. నారాయణ రెడ్డి, భువనగిరి ఆర్డీవో భూపాల్ రెడ్డి, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, ప్రొఫెసర్స్ సంగీతా సంపత్, నితిన్ అశోక్, సామాజిక కర్త గూడూరు నారాయణరెడ్డి, ప్రొఫెసర్లు, అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం వల్ల హైదరాబాద్‌కు మరింత పేరు వస్తుంది: ఎన్వీ రమణ

హైదరాబాద్, మార్చి 12:అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం వల్ల హైదరాబాద్‌కు మరింత పేరు వస్తుందని సీజేఐ ఎన్వీ రమణ పేర్కొన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్ జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రం కొనసాగుతోందన్నారు.

గచ్చిబౌలిలో ఎంతో విలువైన భూమిని కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణానికి రూ.50 కోట్ల కేటాయింపునకు ముందడుగు వేశారు. సింగపూర్ వలే హైదరాబాద్ కేంద్రం కూడా ప్రపంచఖ్యాతి సాధించాలన్నారు. ఏడాదిలోగా భవన నిర్మాణం పూర్తి కావాలని ఆశిస్తున్నామని సీజేఐ ఎన్వీరమణ పేర్కొన్నారు.

ఆర్బిట్రేషన్ సెంటర్ ప్రపంచ ఖ్యాతి సాధించాలి: సీజేఐ ఎన్వీ రమణ

హైదరాబాద్, మార్చి 12:హైదరాబాద్ ఆర్బిట్రేషన్ సెంటర్ ప్రపంచ ఖ్యాతి సాధించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఈ కేంద్రం వల్ల హైదరాబాద్‌కు మరింత పేరు వస్తుందన్నారు. భవన నిర్మాణానికి గచ్చిబౌలిలో విలువైన భూమి కేటాయించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. హైటెక్స్‌లోని ఐకియా వెనుక ఉన్న 3.7 ఎకరాల్లో ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్ శాశ్వత భవన నిర్మాణానికి జస్టిస్ ఎన్వీ రమణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం కొనసాగుతున్నదని చెప్పారు. సింగపూర్ మాదిరిగా హైదరాబాద్ కేంద్రం కూడా ప్రపంచ ఖ్యాతి పొందాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ఈ సమయానికి భవనం పూర్తి కావాలని ఆశించారు.

ఐఏఎంసీ ప్రతిపాదనను సీఎం కేసీఆర్‌కు చెప్పగానే వెంటనే ఒప్పుకున్నారని, అంతే త్వరగా దానికోసం ఓ తాత్కాలిక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. మధ్యవర్తిత్వం వల్ల చాలా సమస్యలు పరిష్కారమవుతాయని నాతోపాటు కేసీఆర్ కూడా నమ్ముతారని చెప్పారు. నేడు ఈ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీనికోసం రూ.50 కోట్లు కేటాయించారని సీజేఐ వెల్లడించారు. ఆర్బిట్రేషన్ మీడియేషన్ భవన నిర్మాణానికి సహకరించిన సీజేఐ ఎన్వీ రమణ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ లావు నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ హిమాకోహ్లి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ, ఐఏఎంసీ ట్రస్టీలైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు, సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్, మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్, నీళ్లు బంద్ చేస్తాం.. కంటోన్మెంట్‌కు కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 12: హైదరాబాద్ నగర అభివృద్ధికి అడ్డు పడుతున్న కంటోన్మెంట్ అధికారులపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కంటోన్మెంట్ అధికారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వాళ్లు రోడ్లు బంద్ చేస్తే.. తాము కరెంట్, నీళ్లు బంద్ చేస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా కార్వాన్ నియోజకవర్గంలో నెలకొన్న నాలాల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు.

ఒక వైపు కంటోన్మెంట్‌లో చెక్ డ్యాం కట్టి నీళ్లు ఆపడంతో నదీం కాలనీ మునిగిపోతోంది.

శాతం చెరువు నుంచి గోల్కొండ కిందకు ఏఎస్ఐ అనుమతి తీసుకొని నీళ్లు వదులుదామంటే అక్కడ ఏఎస్ఐ అనుమతి ఇవ్వడం లేదు. ఒక వైపు కంటోన్మెంట్, మరో వైపు ఏఎస్ఐ అడ్డు పడుతోంది.

ఇది మంచి పద్ధతి కాదు. తెలంగాణ వేరే దేశం అన్నట్టు కేంద్రం విచ్చలవిడిగా ప్రవర్తిస్తోంది. హైదరాబాద్‌లో ఉంటున్నప్పుడు కంటోన్మెంట్ కలిసిమెలిసి ఉండాలి. కానీ ఇష్టమొచ్చినట్లు రోడ్లు బంద్ చేస్తాం.. నాలాల మీద చెక్ డ్యాంలు కడుతామంటే మేం కూడా ఊరుకోం అని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజల కోసం ఎంతకైనా తెగిస్తాం.

అవసరమైతే మంచినీళ్లు, కరెంట్ బంద్ చేస్తాం. అప్పుడైనా దిగిరారా అని కేటీఆర్ పేర్కొన్నారు.

కంటోన్మెంట్ అధికారులను తక్షణమే పిలిచి మాట్లాడాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీని ఆదేశిస్తామని కేటీఆర్ తెలిపారు. ఒక వేళ వారు వినకపోతే తీవ్రమైన చర్యలకు, కఠిన చర్యలకు కూడా వెనుకాడొద్దని.. రాష్ట్ర ప్రభుత్వం తరపున శాసనసభలో చెప్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పైసా సాయం చేయరు కానీ పని చేస్తున్న ప్రభుత్వానికి అవరోధం కలిగించడం సరికాదని కేటీఆర్ మండిపడ్డారు.

స్టాలిన్‌గ్రాడ్ తరహాలోనే కీవ్ పోరాడుతుంది..

కీవ్, మార్చి 12:: రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో రష్యాలోని స్టాలిన్‌గ్రాడ్ నగరం భీకర పోరు సాగించిన విషయం తెలిసిందే. ఆ యుద్ధం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ఇప్పుడు రాజధాని కీవ్‌పై దండెత్తి వస్తున్న రష్యా దళాలకు వ్యతిరేకంగా ఆ నాటి తరహాలో పోరు తప్పదని ఉక్రేనియన్లు అంటున్నారు. భారీ కాన్వాయ్‌తో ముట్టడికి వస్తున్న రష్యా బలగాలను తిప్పికొట్టేందుకు కీవ్ సంసిద్ధమైంది. అయితే రష్యాలోని స్టాలిన్‌గ్రాడ్ ఎలా పోరాడిందో.. ఇప్పుడు అలాగే కీవ్ కూడా ప్రతిస్పందిస్తుందని ఆ దేశ ఎంపీ సియాతస్లోవ్ యూరా తెలిపారు. కీవ్ నగరంలో స్వచ్ఛంధ సైన్యం తయారైనట్లు ఆయన చెప్పారు. కీవ్‌పై రాత్రిపూట తీవ్ర స్థాయిలో రాకెట్ల దాడి జరుగుతోంది. ఇక నగరం శివార్లలోనూ వీధి పోరాటాలు భీకరంగా సాగుతున్నాయి. కీవ్‌కు సమీపిస్తున్న రష్యా సైన్యం పెను నష్టాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆ ఎంపీ అన్నారు. కీవ్‌లో జనాభా లక్షల్లో ఉందని, ఒకవేళ రష్యన్లు ముందుకు వస్తే, వాళ్లకు ప్రతిఘటన తప్పదన్నారు. ఒకవేళ వాళ్లు దాడి చేస్తే, ఇదే స్టాలిన్‌గ్రాడ్ అవుతుందన్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో స్టాలిన్‌గ్రాడ్ ముట్టడి జరిగింది. ఆనాటి పోరులో సుమారు 11 లక్షల మంది రష్యన్లు చనిపోయారు. 8 లక్షల మంది నాజీ జర్మన్లు, రొమేనియా దళాలూ ప్రాణాలు కోల్పోయాయి. 1942-43లో స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం కీలక మలుపు తిప్పింది. ఆ తర్వాత రష్యాలోకి నాజీల ప్రవేశం నిలిచిపోయింది.

స్టాలిన్‌గ్రాడ్‌ను తరహాలో తమ దళాలు రష్యాను అడ్డుకుంటాయని ఎంపీ సియాతస్లోవ్ తెలిపారు. రష్యా దూకుడుకు ఎవరూ తలొగ్గేది లేదన్నారు. వాస్తవానికి ఇవాళ ఉదయం కీవ్ నగరంలో పేలుళ్లు జరిగాయి. భారీ స్థాయిలో రష్యా దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కీవ్‌పై దాడిలో రష్యా బలగాలు విజయం సాధించేది అనుమానమే అని నాటో మాజీ డిప్యూటీ సెక్రటరీ రోజ్ గోటెమెల్లర్ తెలిపారు. కీవ్ దిశగా వచ్చిన రష్యా బలగాలు విడిపోయాయని, ఇది వాళ్లు వీక్నెస్‌కు సంకేతంగా తీసుకోవాలన్నారు.

కానీ రష్యా చాలా చాకచక్యంగా ఆక్రమణ కొనసాగిస్తోంది. ఉక్రెయిన్‌లోని ఒక్కొక్క నగరాన్ని స్వాధీనం చేసుకుంటోంది. తొలుత బోర్డర్ సమీపంలో ఉన్న నగరాలను ఆధీనంలోకి తీసుకున్న రష్యా దళాలు.. ఇప్పుడు పశ్చిమ వైపు కన్నేశాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి నేటితో 17 రోజులు అయ్యాయి. తాజాగా మైకోలేవ్, చెర్నిహివ్, ఒడిసా, మెలిటోపోల్, మారియోపోల్ నగరాల్లో రష్యా సేనలు తిష్ట వేశాయి. ఉక్రెయిన్‌పై యుద్ధం సిరియా తరహాలో సాగుతోందని కొందరు నిపుణులు అంటున్నారు. సిరియాలో యుద్ధం కొన్నేళ్ల పాటు సాగింది. ఇప్పుడు ఉక్రెయిన్‌లోనూ ఇదే తరహా సీన్లు కనిపిస్తున్నాయని అంచనా వేస్తున్నారు.

ఎన్సీఎస్ గ్రూప్ ఫార్చ్యూన్ ప్రైమ్ స్పేస్, ఎన్సీఎస్ స్కైలైన్ హైరైస్ అపార్ట్‌మెంట్ లోగో ప్రారంభం

హైదరాబాద్, మార్చి 12:ఎన్ సి ఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఎన్ సి ఎస్ ఫార్చ్యూన్ ప్రైమ్ స్పేస్ అండ్ ఎన్ సి ఎస్ స్కైలైన్ హై రైస్ అపార్ట్ మెంట్ రెండు కొత్త ప్రాజక్ట్ లను హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణయ్య కలిసి ప్రాజెక్ట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీనటులు ప్రియాంక, సురభి, సాయి కృష్ణ మరికొంత మంది పాల్గొన్నారు. ఎన్ సి ఎస్ గ్రూప్ నిర్వహకులు మాట్లాడుతూ? ఎన్ సి ఎస్ గ్రూప్ ఇప్పుడు రెండు కొత్త ప్రాజెక్ట్స్ తో మీ ముందుకు వస్తుందన్నారు. ఎన్ సి ఎన్ ఫార్చ్యూన్ ప్రైమ్ స్పేస్ పేరుతో హైదరాబాద్ లోని షాదనగర్ దగ్గర బూర్గుల విలేజ్ లో 75 ఎకరాల్లో, ఎన్ సి ఎస్ స్కైలైన్ హై రైస్ అపార్ట్ మెంట్ పేరుతో విజయవాడ బందరు రోడ్ లోని ఇడుపుగళ్లలో మరో ప్రాజెక్ట్ ప్రారంభించారు. అంతే కాకుండా తమకు సినిమా పై ఉన్న ప్యాషన్ తోనే ఎన్ సి ఎస్ ఎంటరైన్ మెంట్ బ్యానర్ ని స్థాపించామని, తమ బ్యానర్ లో మొట్టమొదటి సినిమా ఏమంటివి ఏమంటివి త్వరలో రాబోతుందని నిర్వాహకులు తెలిపారు. సంస్థ నిర్వాహకులు చంద్రశేఖర్, ఎం బి సత్య నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శేషు రెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రూ. 985 కోట్లతో ఎస్ఎన్‌డీపీ పనులు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 12: హైదరాబాద్ నగరంలో వరద నీరు, మురుగు నీటి వ్యవస్థ మెరుగుదల కొరకు ప్రభుత్వం వ్యూహాత్మక నాలాల అభివృద్ధి(ఎస్ఎన్‌డీపీ) కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎస్ఎన్‌డీపీ కింద రూ. 985 కోట్ల 45 లక్షల వ్యయంతో మొత్తం 60 పనులు చేపట్టామని తెలిపారు.

ఈ పనులన్నీ వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఎస్ఎన్‌డీపీ పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు.

మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు హైదరాబాద్‌లో మూడు దశల్లో పనులు చేపట్టాలని నిర్ణయించాం. ఎంసీహెచ్‌లో డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన ఆధారాలు లేవు. శివారు ప్రాంతాలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేయాలని నిర్ణయించామన్నారు. రూ. 11 వేల కోట్లతో హైదరాబాద్ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. వరద నీటి కాల్వలు, మురికి నీటి కాల్వలు కలిసిపోయాయి. నాలాల మీద అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఎస్ఎన్‌డీపీ ద్వారా వరద నీరు, మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

జీహెచ్ఎంసీ ఏరియాలో రూ. 735 కోట్లతో, జీహెచ్ఎంసీ వెలుపల రూ. 250 కోట్లతో 60 పనులను చేపట్టామని చెప్పారు.

ఈ పనులపై ప్రతి వారం తానే సమీక్షిస్తున్నానని తెలిపారు. వచ్చే వానాకాలం నాటికి ఈ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ ఎస్ఎన్‌డీపీ పనుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా లేదని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌కు వరదలు వచ్చినప్పుడు కేంద్ర మంత్రులు తిరిగి, ఫోటోలకు ఫోజులిచ్చారు..

కానీ నిధులు మాత్రం ఇవ్వలేదు.

గుజరాత్‌కు మాత్రం రూ. వెయ్యి కోట్లు ఇచ్చారు. హైదరాబాద్‌కు నిధులు ఇవ్వకపోవడం అనేది నిజంగా సిగ్గు పడాల్సిన విషయమన్నారు. హైదరాబాద్‌కు కేంద్ర పెద్దలు అర పైసా కూడా సాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో కలుషిత నీటిని తాగి భోలక్‌పూర్‌లో 11 మంది మృతి చెందారని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ క్రమంలో తమ ప్రభుత్వం మురికి నీరు, మంచి నీరు కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

విద్యార్థులతో కలిసి ప్రార్థన చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, మార్చి 12:: కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్ మండలం నెమలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు స్పీకర్ పోచారం కూడా వరుస క్రమంలో నిలబడి ప్రార్థన చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రార్థన ముగిసిన అనంతరం 60 లక్షలతో నిర్మించిన తొమ్మిది అదనపు తరగతి గదులను పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

పుతిన్‌తో షోల్జ్, మేక్రన్ తాజా చర్చలు : ఫ్రాన్స్

పారిస్, మార్చి 12:: ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో జర్మన్ చాన్సలర్ ఓలఫ్ షోల్జ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రన్ తాజాగా చర్చలు జరుపుతున్నారని ఫ్రాన్స్ శనివారం తెలిపింది. షోల్జ్, మేక్రన్‌లతో పుతిన్ గురువారం టెలిఫోన్ ద్వారా మాట్లాడిన సంగతి తెలిసిందే.

ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేందుకు ఆ దేశంతో చర్చలు జరపాలని పుతిన్‌ను షోల్జ్, మేక్రన్ కోరారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ రష్యన్ వార్తా సంస్థలకు తెలిపారు. ఈ యుద్ధానికి దౌత్య పరిష్కారం అవసరమని వారు చెప్పినట్లు తెలిపారు. రష్యా తక్షణమే కాల్పులను విరమించాలని పుతిన్‌ను కోరినట్లు జర్మన్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఇదిలావుండగా ఫిబ్రవరి 24న ప్రారంభమైన యుద్ధం శనివారం కూడా కొనసాగింది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్ దిశగా రష్యన్ దళాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇతర ఉక్రెయిన్ నగరాలపై రష్యా బాంబులు కురిపిస్తోంది. మరియుపోల్ నౌకాశ్రయ నగరం రష్యన్ సేనల ముట్టడిలో ఉంది. 80 మంది ఆశ్రయం పొందుతున్న ఓ మసీదుపై బాంబులు పడినట్లు అధికారులు చెప్పారు. ఈ నగరంలో దాదాపు 1,500 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఉక్రెయిన్ అధికారులు చెప్పారు.

ఉక్రెయిన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని న్యూక్లియర్ కంపెనీ ఎనర్గోఆటమ్ చీఫ్ పెట్రో కోటిన్ మాట్లాడుతూ, రష్యన్ అటామిక్ ఎనర్జీ కార్పొరేషన్ రాస్ఆటమ్ ఆదేశాలను ఉక్రెయిన్ ప్లాంట్ అధికారులు పాటించాలని రష్యన్ అధికారులు ఆదేశించారని చెప్పారు.

చరిత్రలో నేటినిజం



(మార్చి 13 కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి జయంతి...) -రాధశ్రీ సెల్: 9494481210

ప్రాణికోటి ఉనికికే ఆధారాలుగా నదులు

(14 మార్చి 'అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం' సందర్భంగా)

నాటి పాతరాతి యుగం నుంచి నేటి ఆధునిక డిజిటల్ యుగం వరకు మనిషికి, నదీ జలాలకు విడదీయరాని అవినాభావ సంబంధం పెనవేసుకెని ఉంది. భూగ్రహ దేహానికి రక్తనాళాలుగా, జీవ నాడులుగా నదులు నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మానవ వికాసానికి కేంద్రాలుగా, ప్రాణికోటి ఉనికి చిరునామాలుగా నదులు, నదీ ప్రవాహాలు, పరివాహక ప్రాంతాలు ఎనలేని అమూల్య సేవలను అందిస్తున్నాయి. మానవ నాగరికత మె?గ్గలు తొడిగిన నాటి జనావాసాలన్నీ నేడు విశ్వవ్యాప్తంగా ప్రముఖ పట్టణాలుగా, వ్యాపార కేంద్రాలుగా వర్ధిల్లుతూ ప్రపంచ ప్రగతి రథానికి ఇంధనాలుగా ఉపకరిస్తున్నాయి. నీటి చక్రం(వాటర్ సైకిల్)లో నదుల ప్రాధాన్యత వెలకట్టలేనిది. ధరణిపై వెలసిన వృక్ష జంతుజాలాల ఉనికి, భూగర్భ జలాల ఊటలు, మానవాళి వ్యవసాయ సాధనకు నదీ ప్రవాహాలపైననే ఆధారపడి ఉంటున్నాం. మానవ వికాసంతో పాటు నదీజలాల సమస్యలు కూడా దేశాలు, ప్రాంతాల మధ్య నీటి యుద్ధ వాతావరణానికి కారణం అవుతున్నాయి.

అనాదిగా భారత సమాజంలో నదులను దేవతలుగా, నదీ స్నానాలు పాపాలను హరించే పుణ్యజలాలుగా నమ్ముతున్నాం. గంగా, సింధూ, యమున, బ్రహ్మపుత్ర, మహానది, కావేరి, గోదావరి, నర్మద, కృష్ణ లాంటి అనేక నదులు, ఉప నదులు వెనుక దాగిన ఘన చరిత్రలతో పూజలు అందుకుంటున్నాయి. నదీజలాలతో జీవవైవిధ్య పరిరక్షణ, వ్యవసాయం, భూగర్భజలాలు, తాగునీరు, ఉపరితల రవాణ, విద్యుత్ ఉత్పత్తి, సకల జీవుల సంరక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఇలాంటి జీవనాడులైన ప్రపంచ నదుల్లో ప్రతి రోజు 2 మిలియన్ల టన్నుల మురికి నీరు, పారిశ్రామిక/వ్యవసాయ వ్యర్థాలు చేరుతూ నదీజలాలను గరళ కేంద్రాలుగా మార్చుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాదాపు 80 శాతం మురికి నీరు, పారిశ్రామిక, వ్యవసాయ వ్యర్థాలు నదులలో కలుస్తున్నాయనేది వాస్తవం.

నదీజలాల పరిరక్షణ నిమిత్తం 1997 మార్చిలో బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశ తీర్మానం ప్రకారం 1998 నుంచి ప్రతి ఏటా 14 మార్చి రోజున 'అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్)' జరుపుకోవడం జరుగుతోంది. మానవ ఉనికి ప్రమాదకరంగా మార్చుతున్న డ్యామ్‌ల నిర్మాణాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడంతో పాటు ఆరోగ్యకర వాటర్‌షెడ్ నిర్మాణాలు, సుస్థిర నదీ జలాల నిర్వహణ లాంటివి చేపట్టాలనే అవగాహన నిర్వహించాలి.

అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదుల ప్రాధాన్యతలను వివరించే ఫోటోల ప్రదర్శనలు, ప్రచార మాధ్యమాల్లో ఉపన్యాసాలు, నదులను దేవతలుగా భావించడం, నదీజలాల సద్వినియోగం, నదుల ప్రయోజనాల వివరణలు లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. మానవులకు హక్కులు, బాధ్యతలు ఉన్నట్లే, నదులకు కూడా జీవికి దప్పిక తీర్చే బాధ్యతతో పాటు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా ప్రవహించే హక్కులు ఉంటాయని మరువరాదు. జీవవైవిధ్యం కోసం నదులు (రివర్స్ ఫర్ బయోడైవర్సిటీ), మానవాళి ఐక్యతకు నదులు (రివర్స్ యునైట్ అజ్) అనే హాష్ ట్యాగ్‌తో 25వ అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం-2022 ఘనంగా నిర్వహిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా విభిన్న జనసంఘాలు, సంస్థలు, వ్యక్తులు నదీ జలాల కోసం చేస్తున్న విచ్ఛిన్నకర ఆలోచనలకు, అనాలోచిత ప్రాజెక్టులు/డ్యామ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమ గళాలను వినిపించాల్సిన సంధికాలంలో ఉన్నాం.

నదీజలాల పరిరక్షణ, సమర్ధవంతమైన నిర్వహణతోనే మానవాళి సమగ్రాభివృద్ధి సాధ్యమని కళ్ళు తెరవాల్సిన సమయమిది. నదులను పరిరక్షించుకుంటూ, నదీజలాలను సద్వినియోగం చేసుకుంటూ, పర్యావరణ విచ్ఛిన్నకర డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం జరుగుతోంది. ఇండియాలో జరిగిన 'నర్మద బచావో ఆందోళన్' ఉద్యమం మనకు ఇంకా గుర్తుంది. నదీజలాల పరిరక్షణ, సమర్ధవంతమైన నిర్వహణలను చర్చించేందుకు ప్రపంచ వేదికగా 14 మార్చిన 'అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్)' పాటించుట జరుగుతుంది.

వాతావరణ సంక్షోభాలు, వరదలు, కరువులు, తీవ్ర నీటి కొరత లాంటి సమస్యల నేపథ్యంలో నదీజలాల పరిరక్షణ ప్రభుత్వాల, ప్రజల కనీస బాధ్యత అయ్యింది. స్వార్థం మానవుడి విధ్వంసకర దురాలోచనలతో నదీజలాల స్వేచ్ఛ ప్రవాహం, పరివాహక భూభాగాలు, అడవుల ఉనికి, జీవజాతుల భద్రత ప్రమాదంలో పడింది. మానవాళి ఉనికికి పునాదులుగా ఆరోగ్యకర భూగ్రహంతో పాటు శుద్ధ జలాల లభ్యత నిలుస్తున్నాయి.

గంగా నదిని దేవతగా పూజించే సమాజం మనది. గంగోత్రా వద్ద ప్రారంభమైన శుద్ధ గంగా నది భారతంలో ప్రవహిస్తూ తీవ్ర కాలుష్యా జలాలకు నెలవుగా మారుతున్నది.

దీనిని గమనించిన భారత ప్రభుత్వం 20,000 కోట్లను వెచ్చించి 'నమామి గంగా ప్రోగ్రామ్'లో భాగంగా జాతీయ గంగా నది కాలుష్యాలను కట్టడి చేస్తూ, పుణ్య గంగా స్వచ్ఛత పరిరక్షణకు నడుం బిగించడం హర్షదాయకం. 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా'లో భాగంగా 341 ప్రాజెక్టులు చేపట్టనుండగా, నేటికి 147 ప్రాజెక్టులు (43 శాతం) పూర్తి చేయడం జరిగింది.

ప్రమాదకర ఆనకట్టలను తొలగించి నదీ ప్రవాహాలను పునర్ స్థాపితం చేయడానికి పూనుకోవాలి. అభివృద్ధి పేరుతో నదులపై అనాలోచిత ఆనకట్టలు కట్టడం, నదీజలాల పంపకాల కోసం దేశాలు/ప్రాంతాలు గొడవలకు దిగడం సర్వసాధారణం అయ్యింది. తాగు/సాగు నీరు, జీవుల దప్పిక తీర్చడం, జీవ జలావరణాలను కాపాడడం మన తక్షణ కర్తవ్యంగా భావించాలి.

రక్తనాళాలు లేని దేహం, నదులు ప్రవహించని భూభాగం శవ సమానం అని తలచాలి. మన నదులను జాతీయ ఆస్తులుగా పరిరక్షించుకుంటూ, నదీ కాలుష్యాలను తగ్గించుకుంటూ, నదుల నిర్వహణ పట్ల దృష్టిని కేంద్రీకరిద్దాం. నదులను అమూల్య సహజ జాతి సంపదలుగా గుర్తిస్తూ, ప్రపంచ ప్రగతి రథం చక్రాలపై జోరుగా హుషారుగా పయనిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిల మధ్య ఆసక్తికర చిట్ చాట్

హైదరాబాద్, మార్చి 12:కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిల మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. తమ గురించి చాలా మాట్లాడుతున్నావు ఏంటి..? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. మా బాస్ ను ఒక్క మాట అంటే వంద మాటలంటాము.. బరాబర్ గా అంటాము అని జీవన్ రెడ్డి అన్నారు. తాను సీఎం కేసీఆర్ ను ఏం అనలేదు.. మీడియా వాళ్లు కేసీఆర్ కు హెల్త్ బాగలేదంటే.. 5 రాష్ట్రాల రిజల్ట్స్ చూసి ఏమో అని అన్న.. హాస్పిటల్ కు వెళ్లిన విషయం తెలియదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

తనకు పై నుండి ఆదేశాలు ఉన్నందునే .. నిన్ను తిట్టాను అని జీవన్ రెడ్డి అన్నారు. దీనికి తెలంగాణ మేము తెస్తే మమ్మల్నే తిడుతున్నారని రాజగోపాల్ సమాధానం ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి త్యాగం చేసినందుకు మీ కుటుంబంపై మాకు గౌరవం ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు. మేము.. సోనియా గాంధీని ఎప్పుడూ విమర్శించం.. ఆమె తెలంగాణ ఇచ్చిన దేవత.. మేము రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ను తిడతాం అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అధికారంలోకి రాదని, మరో 20 ఏళ్లు టీ.ఆర్.ఎస్ అధికారంలో ఉంటుందని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఉచిత స్టడీ సర్కిల్.. సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, మార్చి 12:సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ యువతీ యువకులకు అసెంబ్లీ నియోజకవర్గానికొక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. గత రెండేండ్లుగా కోవిడ్ మహమ్మారి వల్ల తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల వల్ల యువతీ, యువకులు పోటీపరీక్షల కోసం పెద్ద ఎత్తున ఖర్చుపెట్టే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల నుంచి శిక్షణ కొరకు జిల్లా కేంద్రాలకు రావడం నిరుద్యోగ యువతకు వ్యయ ప్రయాసలతో కూడిన అంశం అని అన్నారు. కాబట్టి నియోజకవర్గానికొక ఉచిత స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అదనపు ఖర్చులు తగ్గించాలని తెలిపారు. ఈ కోచింగ్ కేంద్రాలలో శిక్షణ పొందే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. పార్టీల ద్వారా ఏర్పాటు చేసే కోచింగ్ సెంటర్ల వల్ల అభ్యర్థుల్లో రాగద్వేషాలు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో టీశాట్, ప్రభుత్వ స్టడీ సర్కిల్స్, కోచింగ్ కేంద్రాల ద్వారానే నిరుద్యోగ యువతకు శిక్షణనివ్వాలని సూచించారు. అలాగే, ప్రతి జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ యువతకు అవసరమైన కోచింగ్ మెటీరియల్ ఉచితంగా అందించాలన్నారు. అదేవిధంగా వెంటనే టెట్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని బండి సంజయ్ లేఖలో డిమాండ్ చేశారు.

ఆహ్వానం

సలీమ కవిత్వం
జవాబు కావాలి
పుస్తకావిష్కరణ

16.03.2022, బుధవారం, సా॥ 5 గంటలకు,
షోయబ్‌హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్.

ముఖ్య అతిథి
జూలూరి గౌరిశంకర్, చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి
ఆవిష్కర్త
ఎస్.కె. మస్తాన్‌బి, విద్వా. రంగారెడ్డి జిల్లా
అతిథులు
శిలాలోలిత, ప్రముఖ కవి
గుడిపాటి, ప్రముఖ కవి, విమర్శకులు
కె. ఆనందాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాహితి
అయినంపూడి శ్రీలక్ష్మి, డిప్యూటి డైరెక్టర్, తెలుగు యూనివర్శిటీ
మెర్సీ మార్గరెట్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
మానస ఎండ్లూరి, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత
జరీనా బేగం, ప్రముఖ కవి
పుస్తక పరిచయం
ఎం. విప్లవ్ కుమార్, రచయిత
అధ్యక్షత
నస్రీన్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ సాహితి

ఆహ్వానం
జి.నరేష్

వందన సమర్పణ
సయ్యద్ ముజాహిద్

తెలంగాణ సాహితి

ఫార్మాస్యూటికల్ పరిశ్రమను బలోపేతం చేయడం అనే పథకం కోసం మార్గదర్శకాలను విడుదల

న్యూఢిల్లీ, మార్చి 11:ఫార్మాస్యూటికల్స్ శాఖ, రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ "ఫార్మాస్యూటికల్ పరిశ్రమ బలోపేతం (ఎఖఎ)" పథకం కోసం, 21-22 ఆర్థిక సంవత్సరం నుండి 25-26 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం రూ.500 కోట్ల ఆర్థిక వ్యయంతో మార్గదర్శకాలను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మా క్లస్టర్‌లు మరియు ఓఓఇల ఉత్పాదకత, నాణ్యత మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి అవసరమైన మద్దతు పరంగా పెరుగుతున్న డిమాండ్‌ను ఈ పథకం పరిష్కరిస్తుంది.

"ఫార్మాస్యూటికల్ పరిశ్రమను బలోపేతం చేయడం (ఎఖఎ) పథకం యొక్క లక్ష్యాలు భారతదేశాన్ని ఫార్మా రంగంలో ప్రపంచ అగ్రగామిగా మార్చడానికి ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ఈ పథకం కింద, సాధారణ సౌకర్యాల కల్పన కోసం ఫార్మా క్లస్టర్లకు ఆర్థిక సహాయం అందించబడుతుంది.

ఇది నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా క్లస్టర్ల స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తుంది. ఇంకా, జాతీయ మరియు అంతర్జాతీయ నియంత్రణ ప్రమాణాలకు (చిఊూ-ఉఓఖ లేదా షెడ్యూల్-ఓ) అనుగుణంగా ఓఓఇలు మరియు ఓఓఇల ఉత్పత్తి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి, వారి మూలధన రుణాలపై వడ్డీ రాయితీ లేదా మూలధన సబ్సిడీ అందించబడుతుంది. ఫలితంగా వాల్యూమ్‌లలో మరియు నాణ్యతలో పెరుగుదలను ఇది మరింత సులభతరం చేస్తుంది.

ఈ పథకంలో 3 భాగాలు / ఉప పథకాలు ఉన్నాయి: సాధారణ సౌకర్యాల కోసం ఔషధ పరిశ్రమకు సహాయం ఉమ్మడి సౌకర్యాలను సృష్టించడం ద్వారా వాటి స్థిరమైన వృద్ధి కోసం ఇప్పటికే ఉన్న ఔషధ సమూహాల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి; ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ అసిస్టెన్స్ స్కీమ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఫార్మా ఎంటర్‌ప్రైజెస్ నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌ను జాతీయ మరియు అంతర్జాతీయ నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా మరియు ఫార్మాస్యూటికల్ ఉ మెడికల్ డివైజెస్ ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్ స్కీమ్ అభివృద్ధి మరియు అభివృద్ధికి అధ్యయనం/సర్వే నివేదికలు, అవగాహన కార్యక్రమాలు, డేటాబేస్ సృష్టి మరియు పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా వైద్య పరికరాల విభాగాలు.

ఫార్మా క్లస్టర్లు మరియు ఓఓఇ ఫార్మా మరియు మెడ్‌టెక్ పరిశ్రమల అంచనాలను అందుకోవడానికి ంఖఎఅఈ / ఖుజయా మరియు ఖఖఆూ యొక్క ఇప్పటివరకు ఉన్న ఉప-పథకాల మార్గదర్శకాలను సవరించడానికి, నాణ్యత మరియు సాంకేతిక రంగాలలో తమ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి విస్తృతమైన వాటాదారుల సంప్రదింపులు జరిగాయి.అఈ సబ్-స్కీమ్ కింద, ఖీఉఆ ల్యాబ్‌లు, టెస్టింగ్ లాబొరేటరీలు, ప్రభావవంతమైన చికిత్స ప్లాంట్లు, లాజిస్టిక్ సెంటర్‌లు మరియు ట్రైనింగ్ సెంటర్‌లపై దృష్టి సారించి సాధారణ సౌకర్యాల కల్పన కోసం క్లస్టర్‌లకు మద్దతు ఈ పథకానికి 178 కోట్ల వ్యయంతో ప్రాధాన్యతనిస్తుంది. ఐదేళ్ల వ్యవధిని ప్రతిపాదించారు.

ఖుజయా సబ్-స్కీమ్ కింద, ఓఓఇ పరిశ్రమలకు సంవత్సరానికి గరిష్టంగా 5% వరకు (యాజమాన్యంలోని మరియు నిర్వహించబడుతున్న యూనిట్ల విషయంలో 6%) వడ్డీ రాయితీ లేదా క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీ ద్వారా ప్రతిపాదించారు. 10% రెండు సందర్భాల్లో, దీని కింద మద్దతు ఇచ్చే రుణం 10 కోట్ల పరిమితిగా ఉంటుంది వరియు లోన్‌కు సంబంధించిన అర్హత గల భాగాలు పథకం మార్గదర్శకాలలో జాబితా చేశారు. ఐదేళ్ల పథక కాలానికి ఉప పథకానికి 300 కోట్లు కేటాయించారు.

ఖఓఖఆూ సబ్-స్కీమ్ కింద, ఫార్మాస్యూటికల్ మరియు మెడ్‌టెక్ పరిశ్రమ గురించి జ్ఞానం మరియు అవగాహన కలిగించడాన్ని ప్రోత్సహిస్తారు. ఫార్మా మరియు మెడికల్ పరికరాల రంగం యొక్క మొత్తం అభివృద్ధి కోసం వారి జ్ఞానం మరియు అనుభవాన్ని పంచుకోవడానికి అధ్యయనాలు చేపట్టడం, డేటాబేస్‌లను నిర్మించడం మరియు పరిశ్రమల ప్రముఖులు, విద్యావేత్తలు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా ఇది జరుగుతుంది. ఐదేళ్ల స్కీమ్ కాలానికి సబ్ స్కీమ్ కోసం 21.5 కోట్లు కేటాయించారు.

ఈ పథకం కింద మద్దతు ఇచ్చే యూనిట్లు ఫార్మా క్లస్టర్‌లు మరియు ఓఓఇ ఫార్మా పరిశ్రమలకు నాణ్యత మరియు సాంకేతికత అప్‌గ్రేడేషన్ రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రదర్శన సంస్థలుగా పనిచేస్తాయని భావిస్తున్నారు.

భారతదేశం - కెనడా అనేక రంగాలలో ఆర్థిక వ్యవస్థలను ఏకీకృతం చేసే మార్గాలపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 11:భారతదేశం, కెనడా మధ్య వాణిజ్యం, పెట్టుబడులపై ఐదవ మంత్రివర్గ చర్చలు (ఓఆఎ) ఈరోజు ఇక్కడ జరిగాయి. వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, , ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్, చిన్న వ్యాపారం, ఎగుమతి ప్రమోషన్, అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీమతి మేరీ ఎన్‌జి, కెనడా ప్రభుత్వం ఓఆఎకి సహ-అధ్యక్షులుగా ఉన్నారు.

భారతదేశం-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (అఇఖం) కోసం చర్చలను అధికారికంగా పునఃప్రారంభించేందుకు మంత్రులు అంగీకరించారు, ఇరు దేశాలకు ముందస్తు వాణిజ్య లాభాలను తెచ్చే మధ్యంతర ఒప్పందం లేదా ప్రారంభ ప్రగతి వాణిజ్య ఒప్పందాన్ని (ఇఖుం) కూడా పరిశీలించారు. మంత్రులు భారతదేశం, కెనడా మధ్య ఇప్పటికే ఉన్న వాణిజ్య పరిపూరకాలను గుర్తించారు, అనేక రంగాలలో సంభావ్యతను వెలికి తీయడం ద్వారా వస్తువులు, సేవలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించడంతో వాణిజ్య ఒప్పందం సహాయపడుతుందని ఉద్ఘాటించారు. మధ్యంతర ఒప్పందంలో వస్తువులు, సేవలు, మూలం నియమాలు, శానిటరీ, ఫైటో సానిటరీ చర్యలు, వాణిజ్యానికి సాంకేతిక అడ్డంకులు, వివాద పరిష్కారాలలో ఉన్నత స్థాయి కట్టుబాట్లు ఉంటాయి, పరస్పరం అంగీకరించిన ఇతర ప్రాంతాలను కూడా పరిశీలన చేయవచ్చు.

ఈ సమావేశంలో ఇతర ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి అంశాలపై చర్చించారు. పప్పు దినుసుల లో సస్యరక్షణ , మొక్కజొన్న రకాలైన స్వీట్ కార్న్, బేబీ కార్న్, ఇంకా అరటి వంటి భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్‌కు సంబంధించి కెనడా విధానాన్ని గుర్తించడానికి సంబంధించిన పనులు చేపట్టేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. కెనడా కూడా భారతీయ సేంద్రియ ఎగుమతి ఉత్పత్తులను సులభతరం చేయడానికి ంఖఇఆం (వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ)కి ధృవీకరణ సంస్థ (అఃః) స్థితి అనుగుణ్యత కోసం అభ్యర్థనను త్వరితగతిన పరిశీలించడానికి అంగీకరించింది.

క్లిష్టమైన రంగాలలో స్థితిస్థాపక సరఫరా గొలుసులను ఏర్పాటు చేయడం ప్రాముఖ్యతను మంత్రులు గుర్తించారు, ఈ ప్రాంతంలో సహకారంపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. ఫార్మాస్యూటికల్స్, క్రిటికల్ అండ్ రేర్ ఎర్త్ మినరల్స్ తో పాటు టూరిజం, పట్టాన మౌలిక వసతులు , పునరుత్పాదక ఇంధన, గనుల వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవాలని వారు నొక్కి చెప్పారు. ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో నిపుణులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణీకుల కదలికతో సహా రెండు దేశాల మధ్య బలమైన వ్యక్తుల మధ్య సంబంధాల పాత్రను కూడా వారు గుర్తించారు.

భారతదేశం, కెనడా ల మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి అనుసంధానాలను నిర్మించడానికి, రంగాల అంతటా సహకారాన్ని బలోపేతం చేయడానికి స్థిరమైన వేగాన్ని అందించడానికి దగ్గరగా పని చేయడానికి మంత్రులు అంగీకరించారు.

రెండు డోస్‌ల వ్యాక్సిన్ తీసుకున్న టీనేజర్స్‌కి గిఫ్ట్స్ అందజేసిన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 12:మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో రెండు డోస్‌ల కరోనా డోస్‌లు తీసుకున్న 15 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లతోపాటు ఇతర బహుమతులను బహుమతులుగా అందజేశారు. రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకున్న 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయసున్న 89 మంది పిల్లలను వైద్య విద్యాశాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ సత్కరించారు. రెండో డోస్ వేసుకునేలా పిల్లలను ప్రోత్సహించేందుకు ఈ పథకం ప్రారంభించబడింది.

లాటరీ విధానంలో రెండో డోస్ తీసుకున్న 89 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ప్రోత్సాహకంగా ఒక చిన్నారికి ల్యాప్‌టాప్, ముగ్గురికి ట్యాబ్స్, 5గురికి సైకిల్, 30 మందికి కాపర్ వాటర్ వాటిల్ సెట్, 50 మంది పిల్లలకు పెన్నులు అందజేశారు..ఈ సందర్భంగా విశ్వాస్ సారంగ్ మాట్లాడుతూ ..టీకాలు వేయించుకున్న చిన్నారులే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు.

ఇతరులు కూడా టీకాలు వేసుకునేలా ప్రోత్సహించాలని ఆ పిల్లలకు ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లలకు కరోనా వ్యాక్సిన్ వేయించడంలో వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ముఖ్యపాత్ర పోషించారని మంత్రి సారంగ్ అన్నారు. కట్జూ హాస్పిటల్‌లో జరిగిన లక్కీ డ్రా బహుమతి పంపిణీ కార్యక్రమంలో సారంగ్ ప్రసంగించారు.

కరోనాపై పోరాటానికి వ్యాక్సిన్ సమర్థవంతమైన చర్య అని మంత్రి సారంగ్ అన్నారు. మనకు వ్యాధి సోకకుండా, మన ద్వారా ఎవరికీ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం టీకాలు వేయించుకోవడం తప్పనిసరి. సామాజిక సంస్థల సహకారంతో కరోనాపై యుద్ధంలో విజయం సాధించి ఈ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ సకాలంలో టీకాలు వేసుకునే విధంగా మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండే విధంగా ఖఓ టీకా కార్యక్రమాన్ని రూపొందించారు. రెండు డోస్‌ల కరోనా వ్యాక్సిన్‌ను పూర్తి చేసిన 15 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలను కేర్ ఇండియా రాజధానిలోని కట్జూ ఆసుపత్రిలో సత్కరించింది. లక్కీ డ్రాలో ఎంపికైన పిల్లలకు మంత్రి సారంగ్ బహుమతులు అందజేశారు.

ఏపీలో ముందస్తు ఎన్నికలు.. కేబినెట్ విస్తరణపై సజ్జల కీలక వ్యాఖ్య

అమరావతి, మార్చి 12:ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలపై వైసీపీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముందరస్తుకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తమకు ప్రజలు ఐదేళ్లు అధికారం ఇచ్చారన్నారు. అధికారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరమేంటి అని ప్రశ్నించారు. చంద్రబాబు ఉనికిని కాపాడుకునేందుకు ముందస్తు రాగం ఎత్తుకున్నారని విమర్శించారు. ప్రజల్ని మోసం చేయాలనుకునే వారే ముందస్తుకు వెళ్తారని వ్యాఖ్యానించారు. కేబినెట్ పునర్ వ్యవస్థీకరణపై కూడా సజ్జల క్లారిటీ ఇచ్చారు. త్వరలోనే కేబినెట్ విస్తరణ ఉండే అవకాశం ఉందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ రెండున్నరేళ్లకు ఉంటుందని సీఎం జగన్ ముందే చెప్పారని గుర్తు చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎంకు పోలీసుల సమన్లు

న్యూఢిల్లీ, మార్చి 12:బీజేపీ నేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర సింగ్ ఫడ్నవీస్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో ముంబయి పోలీసులు సమన్లు జారీ చేశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు బీకేసీ సైబర్ పోలీస్‌స్టేషన్‌లో హాజరై వాంగ్మూలం ఇవ్వాలని సూచించారు. ఐపీఎస్ అధికారి రష్మీ శుక్లా రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగానికి నేతృత్వం వహిస్తున్న సమయంలో అక్రమ ఫోన్ ట్యాపింగ్‌పై నమోదైన కేసులో ఫడ్నవీస్ సాక్షి అని రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఫడ్నవీస్ ఒక సాక్షి అని, గతంలో ఆయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు రాష్ట్రం తరఫున హాజరైన స్పెషల్ ప్రాసిక్యూటర్ అజయ్ మిసార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ప్రభుత్వంపై మాజీ సీఎం ఫైర్ అయ్యారు. కేసును నీరుగార్చాలని చూస్తుందని, స్కామ్‌స్టర్‌లను కాపాడాలనుకుంటోందని ఫడ్నవీస్ పేర్కొన్నారు.

ఇద్దరు వ్యక్తులను ఢీకొన్న కారు - ఒకరు మృతి - మరొకరి గాయాలు

న్యూఢిల్లీ, మార్చి 12:ఇద్దరు వ్యక్తులను కారు ఢీకొంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా..మరొకరికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన ఢిల్లీకళ్యాణ్‌పురి ప్రాంతంలో లాల్ బహదూర్ శాస్త్రి హాస్పిటల్ సమీపంలో చోటు చేసుకుంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతుడుని రాహుల్‌గా గుర్తించారు, అతని వయస్సు 36 సంవత్సరాలు. ఈ కేసులో నిందితుడు డ్రైవర్ అశ్వినిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఘజియాబాద్‌లోని ఇందిరాపురంలో నివాసముంటున్న అశ్విని వయసు 21 ఏళ్లు. పోలీసులు సెక్

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా.. పర్యావరణహిత ఉత్పత్తులపై దృష్టి పెట్టండి

హైదరాబాద్, మార్చి 12: ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరి స్వరూప పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులతో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉన్నదని అన్నారు. ఒకసారి వాడి పడేస్తున్న ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిపారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆడిటోరియంలో 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ అండ్ ఆల్టర్నేటివ్ మెటీరియల్స్' అనే అంశంపై జరిగిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ ఉత్పత్తులపై ఆధారపడ్డ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు నూతన పద్ధతులు అవలంబించి ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలని సూచించారు. నిమ్స్‌మే వర్క్‌షాప్ డైరెక్టర్ జె.కోటేశ్వరరావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ డి.నరేంద్రకుమార్, ఏఐపీఎంఏ దక్షిణాది ఉపాధ్యక్షుడు వి.అనిల్ రెడ్డి, తెలంగాణ-ఏపీ అధ్యక్షుడు విమలేశ్ గుప్త, స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్లు ఎం.సూర్యనారాయణ, విశాల, ఎన్ఎస్ఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.విష్ణుమూర్తితో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రంగారెడ్డిలో రూ.3లక్షలు విలువ చేసే గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

రంగారెడ్డి, మార్చి 12: గుట్కా పాకెట్లను నిల్వ చేసిన స్థావరాలపై పోలీసులు దాడులు చేసి సుమారు రూ.3లక్షలు విలువ చేసే గుట్కాప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఆదిభట్ల పోలీ?సస్టేషన్ పరిధిలోని బొంగ్లూరులో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిలువకోడూరు గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన మహంకాలి శ్రీనివాస్ ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూరు పరిధిలోని గంగానగర్ కాలనీలో నివాసముంటూ వ్యాపారం పేరుతో గుట్కాలను పాన్, కిరాణ షాపుల్లో విక్రయిస్తున్నాడు. నిందితుడి ఇంట్లో పెద్ద మొత్తంలో గుట్కాపాకెట్లు నిల్వ చేసినట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ సురే?షకుమార్ నేతృత్వంలో ఏఎస్ఐ యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ అంజయ్య, కానిస్టేబుల్ శ్రీనివా?సలతో కూడినబృందం అతడి ఇంట్లో సోదాచేయగా బాత్‌రూంలో గుట్కా సంచులు ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పోలీసులను చూసి పరారయ్యాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న 40,603 గుట్కా పాకెట్ల విలువ రూ.3లక్షలకు పైనే ఉంటుందని సీఐ తెలిపారు.

భగత్‌సింగ్‌నగర్ బస్తీలో గుడిసెల దగ్ధం

హైదరాబాద్, మార్చి 12: బాగ్‌లింగంపల్లిలోని భగత్‌సింగ్‌నగర్ బస్తీలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు రెండు గుడిసెలు కాలిపోయాయి. బాలమణి అనే మహిళ ఇంటికి తాళం వేసి కూలీ పనికి వెళ్లగా అగ్నిప్రమాదం జరుగగా ఆమె గుడిసె పూర్తిగా దగ్ధమైంది. మంటలు పక్క గుడిసెకు కూడా మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేశారు. పోలీసులు వివరాలను సేకరించారు. రూ.50వేల నగదు, ఆధార్, రేషన్ కార్డులు కాలిపోయాయని బాలమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదే విధంగా ప్రభాస్ కూడా రూ.10వేలు బూడిదయ్యాని ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ గిడ్డయ్య దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను ఆదుకుంటాం.

అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులో మాట్లాడి సహాయం అదించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, రాంనగర్ డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, వెంకటకృష్ణ (బబ్లు), ముచ్చకుర్తి ప్రభాకర్, వివేక్, కల్యాన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జనాలపైకి కారుతో దూసుకెళ్లిన ఎమ్మెల్యే.. పట్టుకుని తుక్కు రేగ్గొట్టిన స్థానికులు

హైదరాబాద్, మార్చి 12:ఓ ఎమ్మెల్యే తన వాహనంతో బీభత్సం సృష్టించాడు. రద్దీగా ఉండే ఏరియాలో జనాలపైకి వాహనంతో దూసుకెళ్లడంతో డ్యూటీలో ఉన్న ఏడుగురు పోలీసులతో పాటు 23మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఒడిశాలోని బాన్పూర్ ఆఫీసు దగ్గర ఇవ్వాల (శనివారం) జరిగింది. అయితే.. ఈ ఇన్సిడెంట్ తర్వాత ఆ ఎమ్మెల్యే ప్రశాంత్ జగదేవ్ని పట్టుకుని స్థానికులు గుంపుగా చేరి ఇష్టమొచ్చినట్టు చితకబాదారు.

వారి దాడిలో తీవ్రంగా గాయపడిన ఎమ్మెల్యేను తంగి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం భువనేశ్వర్కు తీసుకెళ్లినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఎస్పీ అలేఖ చంద్ర తెలిపారు. అయితే.. గత ఏడాది అక్టోబర్‌లో బీజేపీ నాయకుడిపై దాడికి పాల్పడినందుకు జగదేవ్‌ను బిజూ జనతాదళ్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇదే ఘటనలో అతడిని అరెస్టు కూడా చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన

హైదరాబాద్, మార్చి 12:మన ఊరు -మన ఆరోగ్యం పేరుతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఖీఖీ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మెన్, చేవెళ్ల లోక్ సభసభ్యులు డా.జి రంజిత్ రెడ్డి ఆదేశానుసారం చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో గల చేవెళ్ల మండలం, చన్ వెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. గ్రామంలో ఖీఖీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖఓఖీఏఓ) సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక సర్పంచ్ పద్మ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు ఎంపీ రంజిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీ రంజిత్ రెడ్డి ఖీఖీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం తమ ఊరికి ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు ఉచితంగా మందులు పంపిణీ, వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ప్రదర్శనలో కొలువుదీరిన 150 స్టాళ్లు

తమదైన శైలిలో పలు రంగాలలో ముందడుగు వ్యాపార రంగాలలో ప్రధాన భూమిక

హైదరాబాద్, మార్చి 12:మహిళలు శక్తి స్వరూపులు. కొంగొత్త ఆలోచన లు, వినూత్న పోకడలతో పలు రం గాలలో ముందడుగులు వేస్తూ రేప టి భవితకు మార్గదర్శకులుగా నిలుస్తారు. మహిళలు ఉన్నత లక్ష్యాలను చేరువయ్యేందుకు వారి ఆలోచనల కు కార్యరూపం దాల్చుతూ తమదైన శైలిలో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ముందుకు సాగుతున్నారు. సమాజంలో పురుషులతో సమానం గా ఓ వైపు ఉద్యోగం, మరో వైపు వ్యాపార రంగాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది బిజినెస్ ఉమెన్ ఎక్స్ పో 2022. 'హైటెక్స్ హైదరాబాద్, కోవె' సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన మహిళ వ్యాపారవేత్తలకు హైటెక్స్ వేదికైంది. ఇందులో భాగంగా మహిళలు వారి ఆలోచనలకు పదును పెడుతూ వారు చేస్తున్న వ్యాపారంలో భాగంగా సంబంధిత ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. ఇందులో ప్రధానంగా సరికొత్త సాంకేతికతతో తయారు చేయబడినటువంటి గ్యాస్ రెగ్యులేటర్ సిస్టమ్, ప్రత్యేక ఎయిర్ ఫిల్టర్‌తో కూడిన మాస్క్‌లు, శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప లు రకాల సహజ ఉత్పత్తులతో కూడిన కిచెన్ సామ గ్రి, వస్త్రాలు, ఆభరణాలు, చేనేత ఉత్పత్తులు, కొబ్బరి నీళ్ళతో తయారైన సహజ సిద్ధమైన పానీయాలు ప్రదర్శనలో కొలువుదీరాయి.

అతి చల్లటి ప్రదేశంలో సైతం మనల్ని వెచ్చగా ఉంచేందుకు పరిశోధన టెక్నాలజీస్ వారు 'స్టే వార్మ్' పేరిట 'ఎయిర్ ఆక్టివేటెడ్ హీటింగ్ సిస్టమ్'తో ఏర్పాటు చేసిన ప్యాకెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైనికులు చల్లటి ప్రదేశంలో రాత్రనక, పగలనక గడపాల్సి వస్తుంది. దీనిని సైనికుల కొరకు ప్రత్యేకంగా తయారు చేయడం జరిగింది. దీనిని కేవలం చేతితో పట్టుకుంటే రెండు సెకండ్‌లలో మనలో వేడిని పుట్టిస్తుంది. స్టే వార్మ్ 40 నుంచి 45 డిగ్రీల వరకు వేడిని అం దిస్తుంది. ఇది అతి చల్లటి ప్రదేశంలో 8 గంటల వరకు పనిచేస్తుంది. ఇందులో వేడిని పుట్టించేందుకు ఎయిర్ ఆక్టివేటెడ్ హీటింగ్ టెక్నాలజీతో ఐరన్, మట్టి రూపంలో ఉండే విధంగా ఈ ప్యాకెట్‌ను తయారు చేశారు. దీన్ని జేబులో, షూస్‌లో, చేతిలో, గ్లౌజ్‌లో కాని ఒక ప్యాకెట్‌ను పెట్టుకున్నట్లయితే సెకండ్‌ల వ్యవధిలోనే మన కు వేడిని అందిస్తుంది. న్యూ ఢిల్లీకి చెందిన నీడీఎస్‌సీఓ (సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) చే 2020లో ఆమోదించినట్లు పరిశోధన టెక్నాలజీస్ నిర్వాహకుడు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.

'మీ ఇల్లాలు మీ మాట వినకపోవచ్చు.. కానీ, మా డివైజెస్ మాత్రం మీ మాట తప్పకుండా వింటాయి.' ఇదే ట్యాగ్‌లైన్‌తో యువకుడు విశాల్ మూడేండ్ల కిందట 'అప్ హోమ్' పేరుతో స్టార్టప్ ప్రారంభించాడు. లైట్స్ వెలగడం, ఆర్పడం, కర్టన్స్‌ను పైకి లేపడం.., దించడం.. డోర్ బెల్, డోర్ లాక్, మోషన్ సెన్సార్, బ్రైట్‌నెస్ కంట్రోల్, కలర్ ఛేంజింగ్ లైట్స్, వాష్ రూం మేనేజ్‌మెంట్, అప్ అండ్ వాయిస్ కంట్రోల్ లైట్స్, ఇంటరాక్షన్ అలర్ట్, స్మార్ట్ కెమెరాలు, తదితర స్మార్ట్ సర్వీస్ అంతా ఒకే వేదిక వద్ద లభించనుంది. ఇప్పటి వరకు 2200 ఇండ్లకు ఆటోమేషన్ ఇన్‌స్టాల్ చేశానని అతడు తెలిపాడు. బిజినెస్ ఎక్స్‌పోతో తమ వ్యాపారం మరింతగా కస్టమర్లకు దగ్గరగా అవుతుందని భావిస్తున్నట్టు చెప్పాడు.

కొంత మంది చిన్నారులు నెలలు నిండక ముందే జన్మిస్తారు. అటువంటి పిల్లల్లో ఎక్కువ శాతం మరణాలు సంభవిస్తుంటాయి. అటువంటి వారి ప్రాణాలకు అపాయం కలగకుండా నియో వార్మ్ పేరిట ఏర్పాటు చేసిన బ్లాంకెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీని పరిశోధన టెక్నాలజీ సంస్థ వారు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సంస్థ వారు కొవిడ్ సమయంలో ఎన్ 95 ప్యూర్ ఫిల్టర్‌తో కూడిన కాటన్ క్లాత్‌తో కలిపి మాస్కులు తయారు చేశారు. చేనేత కార్మికులకు కొవిడ్ సమయంలో ఉపాధిని కల్పించేందుకు ఎన్ 95 మాస్కుల తయారీని 16 రాష్ట్రాల్లో దాదాపు 500 మంది మహిళ కార్మికులకు సీఎస్ఆర్, టాటా పవర్, టాటా స్టీల్, సేవా వంటి సంస్థలతో కలిసి లక్షా 40 వేల గంటల ఉపాధిని అందించింది. కొవిడ్ సమయంలో 6 లక్షల మాస్కులను పోలీసులతో పాటు పాఠశాల విద్యార్థులు, ఆర్‌టీసీ డ్రైవర్‌లకు, నిరుపేదలకు వాక్సిన్‌తో పాటు ఉచితంగా మాస్కులను అందించినట్లు సంస్థ నిర్వాహకుడు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.

ప్రస్తుతం మార్కెట్‌లో బ్యూటీ ప్రొడక్ట్స్‌కు డిమాండ్ చాలా ఉంది. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా సౌందర్య సాధ నాలు కొనుగోలు చేస్తుంటారు. ఇందులో ఎంతమంది వ్యాపారులు కొత్తగా వచ్చినా నష్టం లేని రంగం ఇది. అయితే, మార్కెట్‌లో ఉన్న ప్రొడక్ట్స్‌ను మళ్లీ మనం వాటినే కొత్త వ్యాపారంగా కాకుండా కస్టమర్ ఏం కోరుకుంటున్నాడో.. అందుకు తగ్గట్టుగా వ్యాపారాన్ని ప్రారంభించాలి. ఇప్పుడు ఎక్కువగా ఎలాంటి రసాయనాలు లేని సౌందర్య లేపనాలు విరివిగా వినియోగిస్తున్నారు. అందుకే మేం గత ఏడాది 'ద అన్‌ప్లగ్‌డ్' పేరుతో నేచురల్ ప్రొడక్ట్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్నాం. ఈ ఎక్స్‌పో మాకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. కస్టమర్లతో చర్చించే అవకాశం కల్పించింది.

మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

అమరావతి, మార్చి 12:రానున్న వేసవిలో కర్నూలు నగరంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మేయర్ రామయ్య, ఎమ్మెల్యేలు కాటసాని, హఫీజ్ ఖాన్ లు పేర్కొన్నారు. శనివారం మునగాలపాడు పంపింగ్ స్టేషన్ నందు అమృత్ స్కీం కింద సుంకేసుల జలాశయం నుంచి మునగాలపాడు పంపింగ్ స్టేషన్ వరకు 82 కోట్లతో నిర్మించనున్న పైప్ లైన్ నిర్మాణానికి మేయర్, ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు నగర ప్రజల దాహార్తి తీర్చుటకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. అందులో భాగంగానే గత ఏడాది జూన్ 7న ఈ పైప్ లైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో 14.32 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 5.66 కోట్లు నిధులు కేటాయిస్తారని, మిగతా 62.02 కో ట్లు నగర పాలక సంస్థ నిధులతో పూర్తి చేస్తామన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే గొంగిడి సునీతా

హైదరాబాద్, మార్చి 12:మంత్రి సిహెచ్ మల్లా రెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతా కలిశారు. బండకాడపల్లి నుండి తూముకుంట వరకు డబుల్ లైన్ బిటి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఆమె మంత్రికి వినతిపత్రం అందజేశారు. రూ. కోటి 80 లక్షలతో రోడ్డు పూర్తి చేస్తే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉద్దమర్రి, కేశవపురం గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. అలాగే, యాదాద్రి భువనగిరి జిల్లాలోని బండకాడపల్లి, తూముకుంట గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ఈ అంశాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రతిపాదనలు పంపి మంజూరు చేయాలని కోరారు.

ల్యాండింగ్ టైమ్‌లో రన్‌వే నుంచి జారిన విమానం.. ప్రయాణికులు సేఫ్.. దర్యాప్తునకు ఆదేశించిన డీజీసీఏ

న్యూఢిల్లీ, మార్చి 12:మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లోని దుమ్నా విమానాశ్రయంలో ఇవ్వాల ల్యాండ్? అవ్వడానికి ముందు ఓ విమానం గతి తప్పింది. దీంతో విమానాన్ని చూడ్డానికి వచ్చిన టూరిస్టులు, విమానంలో ఉన్న ప్యాసెంజర్స్? అంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఢిల్లీ నుంచి 55 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో మధ్యాహ్నం 1.15 నిమిషాలను దుమ్నా ఎయిర్?పోర్ట్‌కు చేరిన విమానం ఐఖీ 2600.. ల్యాండింగ్ సమయంలో రన్?అవే అయ్యింది. దీంతో త్వరగా ప్రయాణికులను విమానాశ్రయంలోని అరైవల్ హాల్‌కు తరలించారు.

కాగా, ఈ ఘటనపై భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ ? డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఆఉఅం) దర్యాప్తునకు ఆదేశించింది. టేకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో విమానం రన్‌వే నుండి జారిపోవడాన్ని రన్‌అవే విహారం అంటారు. వాతావరణ పరిస్థితులు, సాంకేతిక సమస్యలు లేదా రన్‌అవేకి తలెత్తిన పరిస్థితులు, అనేక కారణాల వల్ల విమానం భూమిపై వేగాన్ని పెంచుతున్నప్పుడు దాని మార్గం నుండి దూరంగా వెళ్తుందని అధికారులు తెలిపారు.

అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌కు, ఎమ్మెల్యే రసమయికి మధ్య మాటల యుద్ధం

హైదరాబాద్, మార్చి 12: తెలంగాణ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు ఎమ్మెల్యే రసమయికి మధ్య మాటల యుద్ధం జరిగింది. రసమయి ప్రశ్న అడుగుతుండగా మైక్ కట్ చేసి.. మరో ఎమ్మెల్యే గొంగిడి సునీతకి డిప్యూటీ స్పీకర్ మైక్ ఇచ్చారు. దీంతో ప్రశ్న అడగనివ్వకుంటే ప్రశ్నలు ఎందుకు ఇస్తున్నారని డిప్యూటీ స్పీకర్‌ను రసమయి ప్రశ్నించారు. ప్రశ్నోత్తరాలలో ప్రశ్నలు అడగకుండా స్పీచ్ ఇస్తున్నారని డిప్యూటీ స్పీకర్ తెలిపారు. ప్రశ్నలు తొందరగా అడగాలని పద్మారావు సూచించారు. రసమయి అసంతృప్తిపై ఓ మంత్రి కలగజేసుకోగా.. ఆయనపై సైతం ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో మాట్లాడదామంటే మాట్లాడే అవకాశాలు రావని.. కనీసం ప్రశ్నలు అడిగే అవకాశం కూడా ఇవ్వకుంటే ఎలా? అని రసమయి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్న అడగకుండా మధ్యలోనే రసమయి కూర్చుండిపోయారు. ప్రశ్న త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

సంగారెడ్డి, మార్చి 12:: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. నారాయణ్‌ఖేడ్ మండలం నిజాంపేట దగ్గర ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌ను లారీ ఢీకొంది. దీంతో బైక్‌పై వెళ్తున్న దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను కామారెడ్డి జిల్లా జలాల్‌పూర్ వాసులుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్.. దేశంలోనే సేఫ్

-నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

నుమాయిష్‌లో ట్రాఫిక్,షీటీమ్స్ స్టాళ్లు ప్రారంభం

హైదరాబాద్, మార్చి 12: దేశంలోనే హైదరాబాద్ సేఫ్ సిటీ అని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. నుమాయిష్‌లో శుక్రవారం ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్‌తో కలిసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ స్టాళ్లను ప్రారంభించారు. ట్రాఫిక్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సీపీ ఆనంద్ మాట్లాడుతూ నుమాయిష్ ప్రారంభమవుతుందంటే.. ఇంట్లో ఎంతో సందడి చేసేవాడినంటూ.. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం భద్రతలో ముందుందని, మహిళలపై వేధింపులు, క్రైం కేసులు తగ్గాయన్నారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ మాట్లాడుతూ సందర్శకుల కోసం ఏటా నుమాయిష్‌లో ట్రాఫిక్ స్టాల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాగా, సీపీ ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్‌తో కలిసి నుమాయిష్‌లో కలియతిరిగి.. సందడి చేశారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ ఏఆర్ శ్రీనివాస్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు,ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా ఆంక్షల తర్వాత.. భారత్ వైపు రష్యా చూపు

న్యూఢిల్లీ, మార్చి 12:ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలను పాశ్చాత్య దేశాలు తీవ్రంగా ఖండిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా దీనిపై మరోసారి స్పందించింది. రష్యా నుంచి వచ్చే ఆయిల్, గ్యాస్ ఉత్పత్తులపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించింది. రష్యా నుంచి ఈ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవద్దంటూ నిషేధం విధించారు.

ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో రష్యా డిప్యూటీ పీఎం అలెగ్జాండ్ నొవాక్ మాట్లాడుతూ.. రష్యా నుంచి భారత్‌కు ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 1 బిలియన్ డాలర్లు చేరుకున్నాయని తెలిపారు. అంతేకాదు,

"భవిష్యత్తులో రష్యా గ్యాస్, ఆయిల్ రంగంలో భారత్ నుంచి మరిన్ని పెట్టుబడులను ఆశిస్తున్నాం" అని చెప్పారు. రష్యా నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై యూరోపియన్ దేశాలు కూడా పలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

గోవాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం : ఫడ్నవీస్

పనాజీ, మార్చి 12:: గోవాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర సింగ్ ఫడ్నవీస్ అన్నారు. ఎంజీపీ, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

న్నారు. మోదీపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. 40 అసెంబ్లీ స్థానాలున్న గోవా అసెంబ్లీకి ఫిబ్రవరి 14న ఒకే దశలో ఎన్నికలు జరిగాయి.

బీజేపీ 20 చోట్ల ఆధిక్యంలో ఉండగా మ్యాజిక్ ఫిగర్ 21 స్థానాలకు ఒక అడుగు దూరంలో నిలిచింది.

కాంగ్రెస్ 11 సీట్లు, ఆప్ రెండు, ఎంజీపీ 2, గోవా ఫార్వర్డ్ పార్టీ 2, ఇతరులు నాలుగు స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. మరో వైపు మెజారిటీకి అడుగు దూరంలో నిలిచిన బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఆ పార్టీకి చెందిన నేతలు ఇవాళ గవర్నర్‌ను కలువనున్నారు.

పంజాబ్‌లో 122 మంది నేతలకు భద్రత ఉపసంహరణ

చండీగఢ్, మార్చి 12:: పంజాబ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న భగ్వంత్ మాన్ ఆ రాష్ట్ర పోలీస్ డీజీపీ వీకే భావ్రాను కలిసిన కొద్ది గంటలకే 122 మంది రాజకీయవేత్తల భద్రతపై వేటు పడింది.

వీరికి కల్పించిన భద్రతను ఉపసంహరించాలని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సెక్యూరిటీ) రాష్ట్రంలోని ఎస్ఎస్‌పీలు, సీపీలకు ఒక లేఖలో ఆదేశాలు జారీ చేశారు. వీరిలో కాంగ్రెస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.

ఇవి కూడా చదవండిఎఎజీనవ అజీజూబితినీనికాంగ్రెస్ అత్యున్నత స్థాయి సమావేశం ఆదివారంకాంగ్రెస్ గత ప్రభుత్వంలో భద్రత కల్పించిన పంజాబ్ కాంగ్రెస్ సీనియర్ నేతల పేర్లే ఈ జాబితాలో ఎక్కువగా చోటుచేసుకున్నాయి. కొందరు ఈసారి కూడా గెలిచారు.

భద్రత ఉపసంహరించుకోనున్న వారి జాబితాలో కేబినెట్ మాజీ మంత్రులు, అసెంబ్లీ మాజీ స్పీకర్ ఉన్నారు. మన్‌ప్రీత్ సింగ్ బాదల్, రాజ్‌కుమార్ వెర్కా, భరత్ భూషణ్ ఆషు, రణ్‌దీప్ సింగ్ నభా, విధానసభ మాజీ డిప్యూటీ స్పీకర్ అజైబ్ సింగ్ భట్టి, విధానసభ మాజీ స్పీకర్ రాణా కేపీ సింగ్, రజియా సుల్తానా, పర్‌గత్ సింగ్, అమరీందర్ సింగ్ రాజా వాజా వార్రింగ్, అరుణ చౌదరి, రాణా గుర్జీత్ సింగ్, త్రిప్త్ రాజీందర్ సింగ్ బజ్వా, సుఖ్‌బీర్ సింగ్ సర్కారియా తదితరుల పేర్లు కూడా ఈ జాబితాలో చోటుచేసుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే, పీపీసీసీ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సిద్ధూ భార్య పేరు కూడా ఇందులో ఉంది. ఆమెకు కల్పించిన భద్రతా సిబ్బంది నుంచి ఏడుగురిని ఉపసంహరించనున్నారు.

రికార్డు స్థాయిలో 11 కొత్త వైద్య కళాశాలలు ప్రారంభిస్తున్న తమిళనాడు

హైదరాబాద్, మార్చి 12: ప్రజా జీవితంలో ఆరోగ్య రంగం ప్రాధాన్యతను కోవిడ్-19 మహమ్మారి మరోసారి గుర్తు చేసింది. ఆరోగ్య భవిష్యత్తు, ఈ రంంలో భారత ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేసింది. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యుతన్న తనాణ్యతతో కూడిన వైద్య సేవలను అందించిన ఘనత ఆయుష్మాన్ భారత్ సొంతం. అలాగే ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రాల ద్వారా 90 శాతం తక్కువ ధరలకే ఔషధాలు అందుబాటులో ఉన్నాయి

ఆరోగ్య మౌలిక వసతులు పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ వైద్యుల కొరత జాతిని కుంగదీస్తూనే ఉంది. 2014 సంవత్సరంలో ప్రభుత్వం ఈ దిశగా కృషి ప్రారంభించిన అనంతరం గత ఏడేళ్ల కాలంలో 209 కొత్త వైద్య కళాశాలలు, 22 కొత్తఎయిమ్స్ అందుబాటులోకి వచ్చాయి. 2014 నాటికి దేశంలో 387 వైద్య కళాశాలలుండేవి. ఇప్పుడవి 596కి పెరిగాయి. 2014లో దేశంలో 82 వేల వైద్య అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లుండేవి. ఇప్పుడవి 1 లక్ష 48 వేలకు పెరిగాయి. "దేశంలో ప్రతీ జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉండాలన్నది నా కల॥ అని పదే పదే చెబుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న సంకల్ప ఫలితమే ఇది. జనవరి 12వ తేదీన తమిళనాడులో 11 కొత్త వైద్య కళాశాలలు సమాంతరంగా ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ "ఒక రాష్ట్రంలో ఒకేసారి 11 కొత్త వైద్య కళాశాలలు ప్రారంభించడం ఇదే తొలి సారి. కొద్ది రోజుల క్రితమే నేనుఉత్తర ప్రదేశ్‌లో ఒకేసారి 9 వైద్య కళాశాలలు ప్రారంభించాను. ఇప్పుడు నా రికార్డును నేనే బ్రేక్ చేసుకునే అవకాశం లభించింది" అన్నారు.

బొగ్గు ఉత్పత్తిలో ముందడుగు.. మరో మైలురాయిని దాటిన ఏపీ ఎండీసీ

అమరావతి, మార్చి 12:ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎం డీసీ) మరో మైలురాయిని అధిగమించింది. జాతీయ స్థాయిలో సింగరేణి, కోల్ ఇండియాల సరసన ఇతర రాష్ట్రాల్లో వాణిజ్య సరళిలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న మూడో ప్రభుత్వరంగ సంస్థగా గుర్తింపును సాధించింది. మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలి జిల్లా సుల్యారీ బొగ్గు గనిని దక్కించుకున్న ఏపీఎండీసీ ఈ నెల పదో తేదీ నుంచి ఈ గనిలో వాణిజ్య సరళిలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించింది. 2007లోనే కేంద్రప్రభుత్వం ఈ బొగ్గుగని ఏపీఎండీసీకి కేటాయించినా, వివిధ కారణాల వల్ల మైనింగ్ కార్యక్రమాలు ప్రారంభం కాలేదు.

సీఎంగా వైఎస్ జగన్ బాధ్య తలు స్వీకరించిన తరువాత సుల్యారీ కోల్ మైన్స్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బొగ్గు ఉత్పత్తికి ఎదురవు తున్న ఆటంకాలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేందుకు ప్రభుత్వపరంగా అవసరమైన ప్రోత్సాహాన్ని అందించ డంతో గతేడాది ఆగస్టు నెలలో సుల్యా రీలో బొగ్గు వెలికితీత పనులకు శ్రీకారం చుట్టారు. ఓవర్ బర్డెన్ పనులు పూర్తి చేసుకుని తాజాగా వాణిజ్య సరళి బొగ్గు ఉత్పత్తిని విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఏపీఎండీసీ విస్తరణలో కీలక ముందడుగు వేసింది.

అప్పులు చేయండి.. పంచండి అన్నట్లుగా ఉందీ ఏపీ బడ్జెట్: ఐవైఆర్ కృష్ణారావు

అమరావతి, మార్చి 12:అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా దిశగా నడిపించడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ బడ్జెట్ ఉన్నదని బీజేపీ నేత, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు విమర్శించారు. ఏపీ బడ్జెట్‌పై శనివారం ఆయన వరస ట్వీట్లతో వైసీపీ ప్రభుత్వానికి చురకలంటించారు. జగన్‌ను పొగడటమే ఏపీ ఆర్థిక మంత్రి లక్ష్యమైతే రాజరాజ నరేంద్రుడు మొదలుకొని కృష్ణ దేవరాయలు వరకు గొప్పగా పాలించిన రెడ్డిరాజులు ఎందరో ఉన్నారని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై సెటైర్లు వేశారు.

పరిమితి లేకుండా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా దశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు బడ్జెట్ పరిశీలిస్తే తెలుస్తున్నదని ఐవైఆర్ అన్నారు. ఈ మధ్య విడుదలైన కాగ్ లెక్కల ప్రకారం 2021-22 తొమ్మిది నెలలకు రెవిన్యూ లోటు రూ.45,900 కోట్లుగా ఉండగా.. ఈ బడ్జెట్లో మొత్తం 2021-22 సంవత్సరానికి రెవెన్యూ లోటును రూ.19,545 కోట్లుగా చూపించారని తెలిపారు. మిగిలిన మూడు నెలలతో కలిపి ఈ రెవిన్యూలోటు రూ.45,900 కోట్ల కన్నా ఎక్కువ ఉండాలి కానీ తక్కువ కాదన్నారు. దీని అర్థం మిగిలిన 3 నెలల్లో చెల్లించాల్సినవి చెల్లించకుండా ఖర్చులు తగ్గించి చూపి మసిపూసి మారేడుకాయ చేసి కృత్రిమంగా రెవెన్యూ లోటును తగ్గించారని ఆరోపించారు. దీని ప్రభావం 2022-23 సంవత్సరం ప్రారంభంలో ఈ బిల్లుల చెల్లింపుతో ప్రారంభంలోనే ఆర్థిక సమస్యలు మొదలవుతాయని ఆయన పేర్కొన్నారు.

కరాటేలో బ్రౌన్ బెల్టులు సాధించిన ఒకి నావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వేములవాడ, నిర్మల్ జిల్లా విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల, మార్చి 12:(నేటినిజం ప్రతినిధి): శనివారం వేములవాడ పట్టణంలో తినేత ఫంక్షన్హాల్లో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ షిహాన్ కె.వసంత్ కుమార్ నిర్వహించిన సీనియర్ కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో వేములవాడ ,నిర్మల్ జిల్లాకు చెందిన ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీనియర్ బెల్ట్స్ సాధించారు.వేములవాడకు చెందిన 6 గురువిద్యార్థులు సహజ,అఫ్సర్ ,అమీర్ , అఫ్రిఫ్ , ఎం ప్రణయ్ శ్రీ , అనుగుల వర్షిత్ బ్రౌన్' అలాగే నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థినిలు సీహెచ్ లతిక ,అక్షయ ,కావ్య , శ్రీ నిధి , సీనియర్ సీనియర్ బ్రౌన్ బెల్టు సాధించారు.వీరికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు బెల్టు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆత్మరక్షణ కోసం ఆత్మవిశ్వాసం కోసం విద్యార్థులు,యువత కరాటే నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ , సీనియర్ కరాటే శిక్షకులు,సీనియర్ జర్నలిస్టు ఎం.ఏ.మన్నాన్ , కరాటే శిక్షకులు ,నిర్మల్ జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొమురవెల్లి భూమేశ్, జే జే ఎస్ రాష్ట్ర కార్యదర్శి నుంకపాక దావోదర్ తదితరులు పాల్గొన్నారు

కుల, మత భేదం లేకుండా మానవాళికి సేవ చేయాలి

-మౌలానా యహియా నౌమాని పిలుపు

కరీంనగర్ , మార్చి 12: (నేటినిజం ప్రతినిధి): కుల, మత బేధం లేకుండా ప్రతి ముస్లిం సమాజ సేవ చేయాలని, ప్రతి ధర్మాన్ని గౌరవించాలని, పరమత సహనం పాటించాలని లక్నో కు చెందిన ప్రముఖ ఇస్లామిక్ యూనివర్సిటీ మదర్సా అల్ మహదుల్ ఆలీ డైరెక్టర్ మౌలానా యహియా నౌమాని పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి జమియతుల్ హుఫ్ఫాజ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఖార్జాన గడ్డ మహమూదియా మస్జిద్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక చింతనలో ఆయన మాట్లాడారు.

శనివారం గోదాం గడ్డ లోని తాహెరా మస్జిద్ లో ముస్లిం మత గురువుల సమ్మేళనంలో మౌలానా యహియా నౌమాని మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారికి.. మానవాళికి సేవ చేయడం ఇస్లాం ధర్మంలోని ముఖ్యమైన బోధనలలో భాగమని, పేదలకు సహాయం చేయడం, నిస్సహాయులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారి కష్టాలను దూరం చేయడం.. ఇదొక గొప్ప ఆరాధన అన్నారు. మహానియ ప్రవక్త (స) జీవితాన్ని సమీక్షించడం ద్వారా మానవాళికి సేవ చేయడం..

ప్రజలకు ఉపశమనం కలిగించడం ఆయన జీవిత ప్రధాన కర్తవ్యమని తెలియజేస్తుందని, ఈ గొప్ప పనిలో మనం కూడా నిమగ్నమై ఉండాలని అన్నారు.. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలోని అన్ని ధర్మాలా వారితో సత్సంబంధాలు మెరుగయ్యేందుకు ప్రయత్నించాలన్నారు. సమజాహితం కోసం పాటు పడలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లు ఇస్లామీయ పద్ధతులు ఆచరణలో అమలులో ముందు ఉండాలని, ఉలేమాలు, ఇమామ్ లు సమాజానికి అద్దంలాంటి వారన్నారు. తద్వారా సమాజానికి దిశానిర్దేశం చేయొచ్చన్నారు. ఈకార్యక్రమంలో మౌలానా ముసద్దిఖ్ ఖాస్మి, జమియతుల్ హుఫ్ఫాజ్ అధ్యక్షుడు సదర్ ఖాజీ హఫీజ్ మన్జబత్ శాఖాన్, ఉపాధ్యక్షుడు హఫీజ్ జియఉల్లాహ్ ఖాన్, కార్యదర్శి వసిముద్దీన్, కోశాధికారి మౌజ్జమ్ హుస్సేన్ ఫైజీ, హాఫిజ్ ఫరీదుద్దీన్ అంజద్, హాఫిజ్ సాధఖ్ అలీ, హాఫిజ్ రిజ్వాన్, ముఫ్తి షాదబ్ తఖీ, గ్రామీణ ఇమామ్ లు పాల్గొన్నారు.

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం.. గేయ రచయిత కందికొండ యాదగిరి కన్నుమూత



హైదరాబాద్, మార్చి 12:తెలుగు సినీ పరిశ్రమలో విషాదం అలుముకున్నది. ప్రముఖ సినీగేయ రచయిత కందికొండ యాదగిరి (49) కన్నుమూశారు. వెంగళరావునగర్‌లోని నివాసంలో మృతి చెందారు. గతకొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన స్వస్థలం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నాగుర్లపల్లె. 2001లో పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం' చిత్రంలో చక్రి సంగీత సారథ్యంలో 'మల్లీ కూయవే గువ్వా' పాటతో సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. ఆ మంచి హిట్ కావడంతో వరుస అవకాశాలతో పాటలు రాసి గేయ రచయితగా అవకాశాలు వచ్చాయి.

20 ఏళ్ల ప్రస్థానంలో 1300కుపైగా పాటలు రాశారు. సినిమా పాటలే కాకుండా.. తెలంగాణ నేపథ్యంలో ఎన్నో జానపద గీతాలు కూడా రచించారు. ఆయన బతుకమ్మ నేపథ్యంలో రాసిన పాటలు పల్లెపల్లెనా, గడపగడపనా, జనాల నోటన మార్మోగాయి. ఆయన పాటలే కాదు కవిత్వం రాయటంలోనూ దిట్ట. తెలంగాణ యాసలో మనసుకు హత్తుకునేలా కవిత్వం రాయడం ఆయన ప్రత్యేకత. మట్టిమనుషుల వెతలను, పల్లె బతుకు చిత్రాన్ని కథలుగా రచించి కథకుడిగా విశేష ఆదరణ పొందారు.

కందికొండ మరణంపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్, మార్చి 12: ప్రముఖ కవి, గేయ రచయిత కందికొండ యాదగిరి మరణం పట్ల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కందికొండ మృతికి సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. తెలంగాణ సబ్బండ వర్గాల సంస్కృతిని తన పాట ద్వారా అజరామరంగా నిలిపిన, వరంగల్ బిడ్డ కందికొండ మరణం, తెలంగాణ సాహిత్య లోకానికి సబ్బండ వర్గాలకు తీరని లోటని సీఎం అన్నారు.

పాటల రచయితగా తెలుగు సినీ సాహిత్య రంగంలో తనదైన ముద్రను సృష్టించిన తెలంగాణ బిడ్డ కందికొండ అని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. కందికొండను కాపాడుకునేందుకు ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసినా ఫలించకపోవడం దురదృష్టమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కిడ్నీ వ్యాధిగ్రస్థులను పరామర్శించేందుకు టీడీపీ నేత వంగవీటి రాధా

అమరావతి, మార్చి 12:: జిల్లాలోని ఏ-కొండూరు మండలం చీమలపాడులో కిడ్నీ వ్యాధిగ్రస్థులను పరామర్శించేందుకు టీడీపీ నేత వంగవీటి రాధా వెళ్లారు. గత మూడు రోజులుగా అఖిల పక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రాధా రాకతో మైలవరం నియోజకవర్గం నుంచి రాధా అనుచర గణం భారీగా తరలివచ్చారు. ముప్పై కార్లతో బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కృష్ణాజిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రజా సమస్యలు ఎక్కడున్నా ఆ ప్రాంతానికి వెళ్లి గళం వినిపిస్తున్నానని రాధా స్పష్టం చేశారు.

ఇంటర్ విద్యార్థులకు డిజిటల్ తరగతులు..

హైదరాబాద్, మార్చి 12:తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు టీశాట్ ద్వారా తరగతుల నిర్వహణకు సంబంధించిన వారం రోజుల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. అర్థగంట చొప్పున సబ్జెక్టుల వారీగా పాఠాలు ప్రసారం కానున్నట్లు తెలిపింది. టాపిక్‌ల వారీగా ముఖ్యమైన ప్రశ్నలకు సంబంధించిన జవాబులను అందులో వివరించనున్నారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు, సెకండ్ ఇయర్ వాళ్లకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారం చేయనున్నారు.

వొకేషనల్ మొదటి ఏడాది విద్యార్థులకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారం కానున్నాయి. ఈ తరహా డిజిటల్‌పాఠాలు డిసెంబర్ నెల నుంచే జరుగుతున్న విషయం తెలిసిందే.

14న మండలి చైర్మన్ ఎన్నిక, నోటిఫికేషన్ జారీ చేసిన కార్యదర్శి.. మళ్లీ గుత్తాకే చాన్స్

హైదరాబాద్, మార్చి 12:: శాసనమండలి చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 14న మండలి చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. ఆదివారం ఉదయం 10.30గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుండగా, సోమవారం ఉదయం 11 గంటలకు మండలి చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహిస్తారు. ప్రస్తుతం మండలి ప్రొటెం స్పీకర్‌గా సయ్యద్ అమీన్ ఉల్ హసన్ జాఫ్రీ కొనసాగుతున్నారు. ఈ మేరకు శనివారం శాసన మండలి కార్యదర్శి డాక్టర్ వి సర్సింహ్మాచార్యులు నోటిఫికేషన్ విడుదల చేశారు. మండలిలో ఇప్పటికే టీఆర్ఎస్‌కు పూర్తిస్థాయి మెజారిటీ ఉంది. మండలి చైర్మన్‌గా గతేడాది జూన్ 4న గుత్తా సుఖేందర్‌రెడ్డి పదవీ విరమణ చేశారు. దీంతో ప్రొటెం స్పీకర్‌గా భూపాల్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఆయన గత జనవరి 4న పదవీ విరమణ చేశారు. దీంతో ఎంఐఎం ఎమ్మెల్సీ జాఫ్రీని ప్రొటెం చైర్మన్‌గా నియమించారు.

కాగా శాసనమండలి బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మండలికి చైర్మన్, డిప్యుటీ చైర్మన్‌లకు ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆమోదంతో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ దఫాకూడా మండలి చైర్మన్ పదవిని మళ్లీ గుత్తా సుఖేందర్‌రెడ్డికే కేటాయించే అవకాశం ఉంది. డిప్యుటీ చైర్మన్‌గా బండా ప్రకాశ్‌కు అవకాశం కల్పించనున్నారని ప్రచారం జరుగుతోంది. 40మంది సభ్యులున్న శాసనమండలిలో టీఆర్ఎస్‌కు 36మంది సభ్యులు ఉన్నారు. దీంతో రెండు పదవులు ఏకగ్రీవం కానున్నాయి. మరోవైపు మండలిలో చీఫ్ విప్‌తోపాటు మరో నలుగురు విప్‌లు ఉండగా, ఎంఎస్ ప్రభాకర్‌రావు మినహా గతంలో చీఫ్ విప్ పదవుల్లో ఉన్నవారంతా ఎమ్మెల్సీలుగా పదవీ కాలం పూర్తి చేసుకున్నారు.

గతేడాది మార్చినుంచి డిసెంబర్ వరకు మండలి వివిధ కోటాల్లో జరిగిన ఎన్నికల్లో కొత్తగా 21మంది ఎన్నికయ్యారు. గతంలో విప్‌లుగా వ్యవహరించిన కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, భానుప్రసాద్‌రావులు స్థానిక సంస్థల కోటాలో తిరిగి ఎన్నికయ్యారు. కాగా, తాజాగా చైర్మన్ ఎన్నికకు ముగ్గురు సీనియర్ల పేర్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం మాత్రం గుత్తా అభ్యర్థిత్వంవైపు మొగ్గుచూపుతున్నట్లుగా తెలిసింది. మధుసూదనాచారి, కడియం శ్రీహరిలు కూడా చైర్మన్ పదవిని ఆశించారు. మరోవైపు భానుప్రసాద్, వాణీదేవి, రవీందర్‌రావు, బీజీ గౌడ్‌ల పేర్లను ప్రభుత్వ విప్‌లుగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

నవ్యాంధ్ర రచయితల సంఘం సౌజన్యంతో
విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ వార్షిక మహోత్సవం
గజల్ పుస్తకాల ఆవిష్కరణ మరియు పురస్కారాల ప్రదానోత్సవం
తెలుగు రాష్ట్రాల గజల్ కవులురాసిన 'గజల్ మెహఫిల్' తెలుగు గజళ్ళ సంకలనం
డా॥ పి. విజయలక్ష్మి పండిట్ రాసిన 'రాగరేఖలు'
కళారత్న బిక్కి కృష్ణ రాసిన 'శిథిల వసంతం'
పుస్తకాల ఆవిష్కరణలు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం!
కార్యక్రమం
ఉదయం 10 గం॥లకు
వేదిక: హోటల్ ఇలాపురం, విజయవాడ
తేది: 13.3.2022
గజల్ ముషాయిరా
సాయంత్రం 4 గంటలకు
సభాధ్యక్షులు : గౌ॥ కళారత్న బిక్కి కృష్ణ - ప్రముఖ కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ముఖ్య అతిథి : గౌ॥ సందమూరి లక్ష్మీపార్వతి - ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి ఛైర్మన్
విశిష్ట అతిథి : గౌ॥ డా॥ అనూహ్యరెడ్డి - ఛైర్మన్, కోబిరా సహృదయ ఫౌండేషన్
మాన్య అతిథి : గౌ॥ వి.డి. రాజగోపాల్ - ఛైర్మన్, వాణ్మికి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ
ప్రత్యేక అతిథులు : గౌ॥ మందపాటి శేషగిరిరావు - ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఛైర్మన్
గౌ॥ డా॥ నాలేశ్వరం శంకర్ - అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
గౌ॥ యులవర్తి ధనలక్ష్మి, ఛైర్మన్ - శంకరం వేదిక
గౌ॥ సత్యాజీ - ఎడిటర్, సాహితీ ప్రస్థానం
గౌ॥ రసరాజా - ప్రముఖ గజల్ కవి, సినీగేయ రచయిత
గౌ॥ పి. విజయ కుమార్ - ప్రముఖ గజల్ కవి పంచోరకులు
సమీక్షలు : డి.ఎస్.వి. రామశర్మ - ఛైర్మన్, శ్రీదరంతెం రాజా ఫౌండేషన్
గౌ॥ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి - ప్రముఖ గజల్ కవయిత్రి, ఛైర్మన్, రాజా వాసిరెడ్డి ఫౌండేషన్
గౌ॥ కంఠ బంగార్రాజు - ప్రముఖ కవి
కళారత్న బిక్కి కృష్ణ - ప్రముఖ కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
సభాధ్యక్షులు : గౌ॥ కళారత్న బిక్కి కృష్ణ - ప్రముఖ కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ముఖ్య అతిథి : గౌ॥ శ్రీమతి పిల్లం గోళ్ల శ్రీలక్ష్మి - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఛైర్మన్
విశిష్ట అతిథి : గౌ॥ అద్దంకి శ్రీధర్ బాబు - IAS, Executive Director Tobacco Board
మాన్య అతిథి : గౌ॥ డా॥ అనూహ్య రెడ్డి - NGO's Network International Chairman
ప్రత్యేక అతిథులు : గౌ॥ జి. ఆంజనేయులు - APWJF రాష్ట్ర ప్రధానకార్యదర్శి
గౌ॥ వాత్రేవు వీరలక్ష్మి - ప్రముఖ సాహితీ వేత్త
గౌ॥ యేమినేని వెంకటరమణ - ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం సరర అధ్యక్షులు
గౌ॥ ఘంటా విజయ్ కుమార్ - అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం
గౌ॥ మేడిది వేంకటేశ్వరరావ్ - ఛైర్మన్ - మేడిది సుబ్బయ్య ట్రస్టు
గౌ॥ డా॥ తూములూరి రాజేంద్ర ప్రసాద్ - అధ్యక్షులు, పట్టాల కళానిలయం
విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ జీవన సాఫల్య నగదు పురస్కారాలు
1. సూరారం శంకర్
2. చల్లా రాంబాబు
3. రాజావాసిరెడ్డి మల్లీశ్వరి
4. కళారత్న బిక్కి కృష్ణ
5. రఘుపేర్ ప్రతాప్
6. పి. విజయ కుమార్
7. సుమన ప్రణవ్
8. విజయగోలి
9. వర్సు కొండూరు
10. శ్రీమతి శ్రీవాణి అర్జున్ గారికి జీవన సాఫల్య జాతీయ పురస్కారం గజల్ గాన కోకిల బిరుదు ప్రదానం
11. సున్నపురాల్ల షణ్ముఖ సాహితీ సేవ
ముషాయిరా నిర్వహణ
డి.ఎస్.వి. రామశర్మ ప్రముఖ గజల్ కవి
ఛైర్మన్, శ్రీదరంతెం రాజా ఫౌండేషన్
సాహితీ / కళా / సేవారంగాల ప్రముఖులకు జాతీయ సేవా పురస్కారాలు
1. డా॥ వి.డి. రాజగోపాల్ - అధ్యక్షులు - వాణ్మికి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ
2. బొర్రా గోవర్ధన్ - సుప్రసిద్ధ బొద్ధ రచయిత
3. గంగాధర్ వీర్ల (దర్నూస్99 సిఇఓ)
4. కళాసాగర్ (64 కళలు. కామ్)
5. పువ్వాడ రవిబాబు - సమాజసేవ (మానవ హక్కులు)